వెంటే వుంటాడనుకుంటున్నావా?" దేశ్‌ముఖ్ గొంతులోని కోపానికి వణికిపోయింది నిశాంత.

"అది కాదు సర్!"

"నో మోర్ ఆర్గ్యుమెంట్స్. అయ్ డోంట్ వాంట్ టు లిజన్ యువర్ కాక్ అండ్ బుల్ స్టోరీస్- నిశాంతా. నీ స్థానంలో మరో వ్యక్తిని పెట్టడానికి......ఫైవ్ మినిట్స్.......ఫైవ్ మినిట్స్ జాబ్‌ఫర్ మి అలాగే....... సిద్ధార్థను కిడ్నాప్ చేసి, మర్డర్ చేయించడం నాకు కష్టం కాదని నీకు తెలుసు నీ తెలివితేటల్ని నన్ను మోసగించడానికి వుపయోగించడం........"నవ్వాడు దేశ్‌ముఖ్.

ఆయన నవ్వులోని ఆగ్రహాన్ని మొట్టమొదటిసారి గమనించింది నిశాంత.

ఆమె ముఖంలో ఆమెకు తెలియకుండానే రంగులు మారిపోయాయి

"నిశాంతా! దిసీజ్ లాస్ట్ అండ్ ఫైనల్ వార్నింగ్ ఫర్ యూ.........
నువ్వనుకున్నంత అమాయకుడు కాదు సిద్ధార్థ. తుడిచెయ్.......ప్రేమను తుడిచెయ్.....తుడిచెస్తావా?" భీకరంగా వుంది ఆయన గొంతు.

"ఎస్ సర్!"

"గుడ్! వారం రోజులు టైమిస్తున్నాను. ఓన్లీ ఒన్ వీక్. అతను డ్రింక్‌కి బానిస కావాలి, అమ్మాయిలకి బానిస కావాలి, నీ వెంట పిచ్చి కుక్కలా తిరగాలి. తండ్రిని కూడా పట్టించుకోని పరిస్థితికి అతన్ని తీసికెళ్ళాలి......ఏం చేస్తావు?"

"అంటే! నా ప్లాన్‌ని నేనే రెడీ చేసుకోవాలా?"

"ఎస్!"

"నువ్వు చేసిన తప్పుకి అదే మొదటి శిక్ష."

"టెల్ మీ! ఏం చేస్తావ్?" దేశ్‌ముఖ్ వేసిన ప్రశ్నకు జవాబు చెప్పడానికివేగంగా ఆలోచిస్తోంది ఆమె. రెండు క్షణాల తర్వాత నిశాంత బ్రెయిన్లోకి ఓ అలోచన మెరుపులా వచ్చింది.

"నేనే యంగ్ ప్యాలెస్‌కి వెళ్తాను. సిద్ధార్థను డ్రింక్స్‌కి బాసిసగా చెయ్యడానికి అక్కడే శ్రీకారం చుడతాను."

"నిజమా" నవ్వాడు దేశ్‌ముఖ్.

"ఎస్ సర్!"

"ఎప్పుడు?"

"రేపు రాత్రి తొమ్మిది గంటలకు" చెప్పింది నిశాంత.

ఒక్క క్షణం ఫోన్లో ఏ చప్పుడూ విన్పించలేదు. తర్వాత-

"నా కళ్ళు నిన్ను చూడకపోయినా .......నా బ్రెయిన్ నిన్ను వెంటాడుతూనే వుంటుంది......
గుర్తుంచుకో" ఫోన్‌లైన్ టక్కున కట్ అయింది.

ఆమె అయోమయంగా ఫోను వైపు చూసింది.

అయిదు నిమిషాల సేపు మనిషి కాలేకపోయిందామె.

"నా జీవితంలో ప్రేమకు స్థానం లేదు. ద్వేషానికి తప్ప.....నాకు మనసులేదు నాకు అనుభూతి లేదు నా కళ్ళంట కన్నీళ్ళురావు. నేను మనుషుల్ని ద్వేషిస్తూనే బ్రతకాలి......" నిశాంత కళ్ళంట అప్రయత్నంగా కన్నీళ్ళొచ్చాయి.

* * * * * * * * *

రాత్రి పదిగంటలు దాటింది.

మసక వెన్నెల్లో యంగ్ ప్యాలెస్ వెనక కొండలు మెరుస్తున్నాయి.

నిశితంగా చూస్తేగానీ తెలీదు. ఆ బండరాళ్ళ మీద ఒక వ్య క్తి నిల్చుని.....వుందని.

ఆ వ్య క్తి నిశాంత. ఆమె చేతిలో బైనాక్యులర్స్.

అరగంట నుంచీ ఆమె యంగ్ ప్యాలెస్ పరిసరాల్ని పరిశీలిస్తోంది.

సరిగ్గా తొమ్మిదిన్నర గంటలకు ప్యాలెస్‌లో లైట్లు అరిపోయాయి.

సెక్యూరిటీ పాయింట్స్ దగ్గర లైట్లు వెలుతున్నాయి.

నిశాంతను ఆ సమయంలో ఎవరు చూసినా ఒక ఆడపిల్ల అనుకోరు. మహంత సెక్యూరిటీ స్టాఫ్‌లో ఒక వ్య క్తి అనుకుంటారు.

ఆలివ్ కలర్ యూనిఫామ్, తలమీద టోపీ, భుజానికి వేలాడుతూ హేండ్ బాగ్.

ప్యాలెస్‌లో సంచారం తగ్గిందని రుజువు చేసుకున్న ఆమె బండరాళ్ళ మీద కిందకి దిగియంగ్ ప్యాలెస్ వెనక గోడ వైపు నడిచింది.

గోడ పైన ఎలక్ట్రిక్ వైర్లను చూడగానే అర్థపోయింది. ఆ వైర్లలో విద్యుత్ ప్రవహిస్తోందని.

గోడ పక్కన లోనున్న చెట్ల వేపు చూసింది. బ్యాగ్‌ని ఓపెన్ చేసి, ప్లాస్టిక్ వైరుని బయటకు తీసింది ఇనపకొక్కెన్ని ఒకసారి చూసుకుని బలమంతా వుపయోగించి దాన్ని గురి చూసి విసిరింది.

ఆ వైరు, ఇనపకొక్కెం చెట్టు కొమ్మల్లో చిక్కుపడింది బలంగా రెండు సార్లు లాగి చూసుకుని అటూ యిటూ చూసి-

ఆ వైరుని ఊతగా చేసుకుని గోడపైకి ఎక్కడం ప్రారంభించింది.

పది నిమిషాలు గడిచాయి.

గోడ మీద నుంచి, చెట్టు మీదకి ప్రాకి చెట్టు దిగింది ఆమె.

నాలుగు వైపులా సెర్చి లైట్లు వెలుగుతున్నా దట్టమైన చెట్టుకొమ్మల మధ్యనున్న నిశాంతను పోల్చుకోవడం చాలా కష్టం.

అటూ యిటూ మొక్కలు... సిమెంట్ దారి. మరో పది నిమిషాల తర్వాత ప్యాలెస్

వెనక వరండా మీద నిల్చుని పైకి ఎలా వెళ్ళాలో ఆలోచిస్తోంది ఆమె.

* * * * * * * * * *

రూమ్ మధ్యన బెడ్ మీద వేసుకుని కూర్చున్నాడు సిద్ధార్థ.

అతని ముందు టేప్‌రికార్డర్ వుంది.

ఆ టేప్‌రికార్డర్‌లో ఖాళీ క్యాసెట్‌ను ఇన్‌సర్ట్ చేసి ప్లే, రికార్డు బటన్స్ రెండిటినీ ఒకేసారి నొక్కాడు.

క్యాసెట్ మూవ్ కావడం ప్రారంభమైంది.

అంతకు చాలా సేపటి నుంచి నిశాంతకు ఎలా తన ప్రేమను తెలియజేయాలో ఆలోచిస్తున్నాడు.

లెటర్ రాయాలా! నో......మరి'. క్యాసెట్ ద్వారా తన అభిప్రాయాన్ని రికార్డ్ చేసి పంపితే......?

నో.......

మరి.......మరి......ఆలోచించగా, ఆలోచించగా అతని బ్రెయిన్‌లో కొత్త ఆలోచన వచ్చింది.

మైక్ చేతిలోకి తీసికొని కార్డ్‌ని టేప్‌రికార్డర్‌కి ఎటాచ్ చేశడు గొంతు సవరించుకున్నాడు.....

"నిశాంతా" అతని నోటిలోంచి బయటికొచ్చింది ఆ పదం. వరసగా వరసగా......ఎక్కడా ఏ మాత్రం గ్యాప్ లేకుండా.

నిశాంత......నిశాంత......నిశాంతా.......నిశాంత.......

అతని గొంతులోంచి బయటికొస్తున్న ఒకే పదం......అతని జీవితంలో మొట్టమొదటిసారి అర్థతకు, అనుభూతికి అందమైన అర్థాన్నిచ్చిన పదం......

నిశాంత........నిశాంత........నిశాంతా........నిశాంత.....

పదిహేను నిమిషాల తర్వాత అలిసిపోయాడు. టేప్‌రికార్డర్‌ను ఆఫ్‌చేసి, ఊపిరి పూల్చుకుని-మళ్ళీ స్విచ్‌ని ఆఫ్ చేశాడు.

పది నిమిషాలు గడిచాయి.

అరవై నిమిషాలు క్యాసెట్ నిండా నిశాంతతో నింపేసి, ఆమెకి ఇవ్వాలని అతని కోరిక.

అదే సమయంలో తలుపు చప్పుడైంది.

చిరాగ్గా చూశాడు.

బెడ్ మీంచి లేచి విసురుగా వెళ్ళి తలుపు తీశాడు.

ఎదురుగా-

చీకటి........

ఎప్పుడూ వెలిగే వరండా మీద లైటుని ఎవరు ఆర్పేశారు! బయటికొచ్చాడు.......

చీకట్లో

ఆలివ్ కలర్ యూనిఫార్మ్‌లో నుంచున్న వ్యక్తిని చూసి

"ఎవరు?" ప్రశ్నించాడు అతను.

ఒక్కక్షణం తర్వాత వెలుగులోకొచ్చిన ఆ వ్యక్తిని చూసి నమ్మలేక అలా స్థాణువులా నిలబడిపోయాడు.

నిశాంత........

గబుక్కున ఆమె చెయ్యిని పట్టుకుని లోనికి లాగి తలుపు గడియపెట్టేశాడు.

"నువ్వు........ఇలా.......ఇప్పుడు......ఇక్కడ తడారిపోయిన గొంతుతో నిశాంత డ్రెస్ వేపు ఆశ్చర్యంగా చూస్తూ ప్రశ్నించాడు.

"నిన్ను సర్‌ఫ్రైయిజ్ చేద్దామని చేశానా.........లేదా......." హేండ్ బ్యాగ్ పక్కన పెడుతూ అంది ఆమె

"నా గురించి నీకెలా తెల్సింది" గిల్టీగా అడిగాడు.

"వేరీజ్ లవ్.........దేరీజ్ ఏ వే......కాదంటావా."

కాదనలేదు అవుననలేదు అతను

ఎలా తప్పించుకొచ్చింది నిశాంత......?

నిశాంతలోని ధైర్య సాహసాల్ని, అంచనా వెయ్యలేక అబ్బురంగా చూస్తున్నాడు సిద్ధార్థ

"నేను నిన్ను సర్‌ప్రయిజ్ చెయ్యడానికే కాదు నీకో పార్టీ ఇవ్వడానికొచ్చాను."

హేండ్ బ్యాగ్ ఓపెన్ చేసింది నిశాంత. విస్కీ బాటిల్స్ తీసింది.

మరో పదిహేను నిమిషాల తర్వాత.......

"నువ్వేమిచ్చినా, తాగడానికి సిద్ధంగా వున్నాను నిశాంతా......ఎందుకో తెలుసా? డ్రింక్ గ్లాస్‌ని అందుకుని సిప్‌చేస్తూ, మరో చెత్తో టేప్‌రికార్డర్ ఆన్‌చేశాడు.

ఆ నిశ్శబ్దంలో సమయంలో........

నిశాంత......నిశాంత......నిశాంత.......నిశాంత........సిద్ధార్థ హృదయపు లోతుల్లోంచి ఉబికిన స్వచ్ఛమైన ప్రేమకు నిదర్శనంలా నిలిచిన ఆమూడు అక్షరాల్ని వింటూ, అతనివైపు నోట మాటరాక చూస్తూవుండిపోయిందామె.

అమె కనుకొలకుల్లో చిన్న తడి కనిపించదు.

అతను గ్లాసుమీద గ్లాసు, డ్రింక్ తీసుకుంటూనే వున్నాడు.

ఒక బాటిల్ పూర్తయింది. రెండో బాటిల్ తనే అందుకున్నాడు సిద్ధార్థ

మరో అరగంట తర్వాత వచ్చిన దారినే బయటపడింది నిశాంత.

"మిస్టర్ దేశ్‌ముఖ్! సిద్ధార్థ పతనం ప్రారంభమైంది......." మనసులో అనుకుందామె.

* * * * * * * * * * * * *

నలభై ఎనిమిది గంటలు.......

ప్యాలెస్‌నుంచి రహస్యంగా బయటపడి, ముస్సోరీలోని ప్రతి ప్రదేశాన్నీ గాలిస్తున్నాడు సిద్ధార్థ

అతనికి అసహనంగా వుంది. ఎక్కడా నిశాంత కనిపించలేదు.

రెస్టారెంట్ హోటల్లోంచి కొత్తగా మారిన గెస్ట్‌హౌస్, కెమ్టీఫాల్స్, కలిసి తిరిగిన సూర్‌కందాదేవి గుడి, యమునా బ్రిడ్జి, తేహ్రీ అన్నీ వెతికాడు.

"మేడమ్ రెండు రోజుల నుంచీ రెస్టారెంటుకు రావడం లేదు. సర్......."

రెస్టారెంటులో చెప్పిన జవాబు గుర్తుకొచ్చింది అతనికి.

అకస్మాత్తుగా ఎక్కడకు మాయమైపోయింది?

నిశాంత పరిచయం, నిశాంతతో కలిసి తిరగడం, కబుర్లు, ఆమెను ఇష్టపడడం, ఆమె లేకుండా ఒక్క క్షణం కూడా బ్రతకడం అసాధ్యమన్న నిర్ణయానికొచ్చాడు సిద్ధార్థ.

ప్యాలెస్ నుంచి తను బయటపడి మూడు గంటలైంది.

కారు, హృషికేశ్‌కు వెళ్ళేదారిలో అరవైమైళ్ళ స్పీడ్‌తో వెళ్తోంది.

ఆ దారిలో ఎడమవైపు నున్న ఎత్తయిన కొండమీద కూర్చుని హిమాలయాన్ని చూడడం నిశాంత కిష్టం.

చాలా సార్లు సిద్ధార్థను, ఆ కొండమీదకు తీసికొచ్చింది నిశాంత.

అక్కడ ఆమె కన్పిస్తుంది సిద్ధార్థ సిక్త్ సెన్స్ చెప్తోంది.

రోడ్డు పక్కన కారాపి, కొండలవైపు నడవడం ప్రారంభించాడు. గాలిలో ఎగురుతూ దూదిలా మంచు

పావుగంట గడిచింది.

వంటినిండా చెమటలు ........బాగా అలిసిపోయాడు అతను. అతని కళ్ళు ఆత్రంగా పరిసరాల్ని వెతుకుతున్నాయి.

"నిశాంతా.......నిశాంతా......" గట్టిగా అరుస్తున్నాడు గాలిలో ఆ ధ్వని వింతగా ప్రతిధ్వనిస్తోంది

మూడోసారి ఆరవబోయి ఆగిపోయాడు అతను

కొండవార చదునైన ప్రదేశంలో కూర్చుని, లోయలోకి తదేకంగా చూస్తోంది నిశాంత.

లేత పసురురంగు చీర, జాకెట్టు ఆడవిపువ్వులా వుంది ఆమె.

"ప్రపంచంలో నువ్వెక్కడ దాగున్నా, నా నుంచి తప్పించుకోలేవు చూశావా పట్టేశాను."

రొప్పుతూ పక్కన కూర్చుని ఆమె కళ్ళల్లోకి చూశాడు. కళ్ళతోనే నవ్వింది ఆమె.

"వంటరిగా, ఏకాంతంగా కూర్చున్నావంటే, నా గురించే ఆలోచిస్తున్నావు కదూ"

అన్నాడు అతను.

ఒక గాజుకి యింకో గాజు తగిలి, చిన్నగా చేసే శబ్దం  యిష్టం అతనికి.

అవును.  అతనిగురించే ఆలోచిస్తోంది నిశాంత.

సిద్ధార్థ పట్ల నీ ప్రేమ.......కేవలం నటన.....గుర్తుంచుకో.  అనుక్షణం దేశ్‌ముఖ్ హెచ్చరిక గుర్తొస్తున్నా, అతన్ని సిన్సియర్‌గా ప్రేమిస్తోంది నిశాంత.

ప్రేమించిన అతన్ని మోసం చెయ్యలేదు.  మరింత తను నటించలేదు.

తనెవరో ఏమిటో, అతనికి చెప్పేస్తే......

అప్పుడు కూడా అతను తనను యిలాగే ప్రేమిస్తాడా?

దేశ్‌ముఖ్ ఎలా రియాక్ట్ అవుతాడు? ఆ పరిణామాలెలా వుంటాయి?

రెండురోజుల్నించీ అలోచిస్తున్న విషయం ఇదే!

"మనిషి రెండే రెండు సమయాల్లో తీవ్రంగా ఆలోచిస్తాడు.  ఆ రెండూ ఏమిటో చెప్పుకో చూద్దాం"